క్లుప్తంగా

ముగిసిన టోర్నమెంట్



నాగిరెడ్డిపేట: మండలకేంద్రం గోపాల్‌పేటలో షైన్ షటిల్‌క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న మండలస్థాయి షటిల్ టోర్నమెంట్ బుధవారం ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో గోపాల్‌పేటకు చెందిన వసీమ్, ఏసు ప్రథమ బహుమతి, తాండూర్‌కు చెందిన అభిలాష్, శ్రీకాంత్ ద్వితీయ బహుమతి గెలుపొందారు. విజేతలకు షైన్ షటిల్ క్లబ్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు కిరణ్‌కుమార్, అధ్యక్షుడు మసీమొద్దీన్ షీల్డ్‌లను అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు బాల్‌రాజ్, నరేష్‌రెడ్డి, నరేందర్, శివాగౌడ్ పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి



భిక్కనూరు: మండలంలోని పెద్దమల్లారెడ్డిలో డ్రైనేజీ నిర్మాణ పనులను ఎంపీపీ గాలిరెడ్డి బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనకు ఎమ్మెల్యే గంప గోవర్ధన్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో అనంతరావు, ఎంపీటీసీ సభ్యుడు కోడూరి సాయాగౌడ్, సర్పంచ్ లక్ష్మి రాజలింగం, విండో చైర్మన్ రాజాగౌడ్, ఎంపీవో ప్రవీన్‌కుమార్, ఈవో లక్ష్మి పాల్గొన్నారు.

పాకురు తీసేదెప్పుడో?



బాన్సువాడ టౌన్: పట్టణంలో మినీ వాటర్ ట్యాంకుల నిర్వహణ అధ్వానంగా తయారైంది. ప్రతివారం ట్యాంకులను శుభ్రం చేయించాల్సిన బల్దియా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో ఎక్కడ చూసినా మినీ ట్యాంకులు పాకురుతో దర్శనమిస్తున్నాయి. పట్టణంలోని బండగల్లీ,పాత బాన్సువాడ చావిడి వద్ద ఉన్న మినీ ట్యాంకులు పాకురు పట్టాయి.

అనుమతిలేని కట్టడాలు కూల్చేస్తాం



లింగంపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలంలో అనుమతిలేకుండా చేపట్టిన కట్టడాలను కూల్చివేస్తామని డీఎల్‌పీవో సురేందర్ వెల్లడించారు. బుధవారం ఆయన జూనియర్ కళాశాలకు కెటాయించిన 5 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు.కళాశాల స్థలంలో ఇళ్ల నిర్మాణం చేపట్టిన వారికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఆయన వెంట కార్యదర్శి రాజేందర్,కళాశాల అధ్యాపకులు రాజయ్య, శివకుమార్, బాలమల్లు ఉన్నారు.

పాల సేకరణలో తలమడ్లకు ప్రథమ స్థానం



రాజంపేట: కరీంనగర్ డెయిరీ పరిధిలో పాల సేకరణలో జిల్లాలో తలమడ్ల సొసైటీ మొదటి స్థానంలో నిలిచిందని సొసైటీ గ్రా మ అధ్యక్షుడు గంగిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఆయన సొసైటీలో సభ్యులతో మాట్లాడారు. ఈనెల 13న కరీంనగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ చైర్మన్ చలిమెడ రాజేశ్వర్‌రావ్, మేనేజర్ సాయికుమార్, సూపర్‌వైజర్ నర్సింలు ప్రోత్సాహక బహుమతి అందించారని పేర్కొన్నారు. గ్రామ డెయిరీ డైరెక్టర్లు శ్రీనివాస్, అశోక్, భూమయ్య, సాయిబాబా, నారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

చెరువు కట్టకు మరమ్మతులు

భిక్కనూరు: మండలంలోని కాచాపూర్ గ్రామంలోని నాగప్ప చెరువు కట్టకు నీటిపారుదల శాఖ అధికారులు మరమ్మతులు చేయించారు. రైతు చంద్రాగౌడ్ తన పొలంలోని వెళ్లేందుకు ఇటీవల కట్టను ధ్వంసం చేసి రోడ్డు వేసుకున్న విషయం తెలిసిందే.

‘కంటి వెలుగు’కు ఏర్పాట్లు పూర్తి

- నేటి నుంచి ప్రారంభం
- సద్వినియోగం చేసుకోవాలని ప్రజాప్రతినిధుల సూచన
- ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం ప్రజాప్రతినిధులు అట్టహాసంగా ప్రారంభించనున్నారు. కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్న కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లను అధికారులు బుధవారం పరిశీలించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.



భిక్కనూరులో కంటి వెలుగు కార్యక్రమం డెమో నిర్వహిస్తున్న అధికారులు

బాన్సువాడ టౌన్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించున్నట్లు మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ అన్నారు. కార్యక్రమానికి స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి హాజరువుతారని వెల్లడించారు.
ఎల్లారెడ్డిరూరల్: కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ మాధవి అన్నారు. మండలంలోని కళ్యాణి, ఆజామాబాద్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఆమె వెంట ఎంపీడీవో నారాయణ, మత్తమాల పీహెచ్‌సీ డాక్టర్ శరత్‌కుమార్ ఉన్నారు.
ఎల్లారెడ్డి: పట్టణంలోని పభుత్వ ఆస్పత్రిలో ఎమ్మెల్యే జాజాల సురేందర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ తెలిపారు.
గాంధారి: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ గోవర్ధన్ సూచించారు. మండలంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాలను ఎంపీడీవో సతీష్‌తో కలిసి ఆయన పరిశీలించారు.
భిక్కనూరు: భిక్కనూరు,పెద్దమల్లారెడ్డి,అంతంపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాలను ఎంపీడీవో అనంత్‌రావు, ఎంపీవో ప్రవీన్‌కుమార్ పరిశీలించారు.వారి వెంట సర్పంచ్‌లు తున్కి వేణు, లక్ష్మి రాజలింగం, మదుమోహన్‌రెడ్డి, ఉపసర్పంచ్ బోడ నరేషు ఈవో సదాశివులు పాల్గొన్నారు.
నాగిరెడ్డిపేట: మండలంలోని జలాల్‌పూర్, అచ్చాయపల్లి కంటి వెలుగు కేంద్రాలను ఎంపీడీవో రఘు, ఎంపీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు సంగమేశ్వర్, రమ్య పరిశీలించారు.
నస్రుల్లాబాద్: కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేయాలని నోడల్ అధికారి సూర్యశ్రీ కోరారు. మండలంలోని గల అంకోల్ క్యాంపు, దుర్కిలో ఏర్పాట్లను పరిశీలించారు. పీవో పద్మ, డాక్టర్ రోహిత్, ఏఎన్ఎం వెంకట లక్ష్మి పాల్గొన్నారు.
నిజాంసాగర్(జుక్కల్): కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో నాగేశ్వర్, తహసీల్దార్ నారాయణ సూచించారు. అచ్చంపేట, బ్రహ్మణపల్లి గ్రామాల్లో కంటి వెలుగు ఏర్పాట్లను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి గంగారాం, ఆరోగ్య కార్యకర్తలు పర్వన, సునిత పాల్గొన్నారు.



గాంధారిలో కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు



నాగిరెడ్డిపేట మండలం జలాల్‌పూర్‌లో..



దుర్కిలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు



అచ్చంపేటలో తహసీల్దార్, ఎంపీడీవో పరిశీలన



కల్యాణి గ్రామంలోని కంటి వెలుగు కేంద్రంలో మాట్లాడుతున్న ఎంపీపీ మాధవి

తహసీల్దార్ల బాధ్యతల స్వీకరణ



దోమకొండలో బదిలీపై వెళ్తున్న, కొత్తగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్లను సన్మానించిన సిబ్బంది

భిక్కనూరు: మండల తహసీల్దార్‌గా ప్రేమ్‌కుమార్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈయన కామారెడ్డి నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. గతంలో ఇక్కడ పని చేసి బీబీపేటకు బదిలీపై వెళ్తున్న నర్సింలు, బాధ్యతలు స్వీకరించిన ప్రేమ్‌కుమార్‌లను రామేశ్వర్‌పల్లి ఎంపీటీసీ సభ్యుడు చంద్రకాంత్‌రెడ్డి, శ్రీసిద్ధరామేశ్వరనగర్ సర్పంచ్ జనగామ శ్రీనివాస్ సన్మానించారు.
రాజంపేట: మండల తహసీల్దార్‌గా టి. శాంత బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు తహసీల్దార్‌గా పనిచేసిన జానకి కామారెడ్డి కలెక్టరేట్‌కు బదిలీపై వెళ్లారు.





బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రేమ్‌కుమార్, శాంత

దోమకొండ: తహసీల్దార్‌గా కౌషిక బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఇక్కడ విధులు నిర్వహించి బదిలీపై వెళుతున్న శాంతతో పాటు నూతనంగా బాధ్యతలు చేపట్టిన కౌషికను సిబ్బంది, మీసేవా నిర్వాహకులు సన్మానించారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళి

నస్రుల్లాబాద్(బీర్కూర్): బీర్కూర్ మండల కేంద్రంలోని రంగాజి నగర కాలనీలో దివంగత ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు వర్ధంతి సందర్భంగా బుధవారం టీడీపీ నేతలు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేశారు. టీడీపీ జహీరాబాద్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఓంకార్, మండల అధ్యక్షుడు ఈరాస్ సాయిలు, నాయకులు సాయిలు, బుజ్జిబాబు, శ్రీకాంత్, రాంబాబు, పర్ష చందర్‌రావు, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.
తాడ్వాయి: మండలంలో బుధవారం ఎన్.టి.రామారావు వర్ధంతి కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. క్రిష్టాజివాడి గ్రామం రామారావు విగ్రహానికి పూల మాళలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు కమ్మరి రాజు, నాయకులు గంగారెడ్డి, నర్సయ్య, శ్రీనివాస్, రాజయ్య, ప్రభు, గంగారాజు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



బీర్కూర్‌లో మాజీ సీఎం ఎన్టీఆర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

సమాచారం..

21, 22 తేదీల్లో జోనల్ క్రీడలు
కామారెడ్డి అర్బన్: అటవీశాఖ ఉద్యోగుల జోనల్ స్థాయి క్రీడలు 21, 22 తేదీల్లో పట్టణ పరిధిలోని పాతరాజంపేట విద్యానికేతన్ హైస్కూల్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా అటవీశాఖాధికారి బోగ నిఖిత ఒక ప్రకటనలో తెలిపారు. రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి జిల్లాలకు చెందిన అటవీశాఖ ఉద్యోగులు పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

25లోగా డిగ్రీ పరీక్ష ఫీజులు చెల్లించాలి
బాన్సువాడ రూరల్: డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు సెమిస్టర్‌కు సంబంధించిన పరీక్ష ఫీజును 25వ తేదీలోగా చెల్లించాలని శ్రీరాం నారాయణఖేడియా ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ గంగాధర్ పేర్కొన్నారు. రూ. వంద అపరాద రుసుముతో 27 వరకు, రూ.500 అపరాద రుసుముతో 28వ తేదీలోగా చెల్లించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

28 నుంచి యోగా తరగతులు
కామారెడ్డి రూరల్: ఆర్ష గురుకులంలో బ్రహ్మానంద సరస్వతి ఆధ్వర్యంలో 28 నుంచి వచ్చే నెల 5వ తేదీ వరకు యోగా తరగతులు నిర్వహిస్తున్నట్లు పండిత హరిదాస్ ఆచార్య వేద మిత్ర యోగ సిద్ధిరాములు తెలిపారు. యోగా శిక్షణా శిబిరంలో పరిపూర్ణానంద స్వామి, హర్యానాకు చెందిన ఆచార్య సందీప్, ఢిల్లీకి చెందిన ఆచార్య ధర్మ వీర్ లు పాల్గొంటున్నారని పేర్కొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



ఎల్లారెడ్డిరూరల్: సమాచార హక్కు చట్టం క్యాలెండర్లను ఆర్డీవో శ్రీనునాయక్ బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సమాచారహక్కు చట్టం డివిజన్ అధ్యక్షుడు ఇంతియాజ్, లింగమయ్య, ముఖీద్, మన్సూర్ తదితరులు ఉన్నారు.

పార్కు పనులను పరిశీలించిన స్పీకర్

బాన్సువాడ టౌన్: బాన్సువాడలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మల్టీ జనరేషన్, చిల్డ్రన్ పార్కు నిర్మాణ పనులను బుధవారం స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రూ.4 కోట్లతో చేపడుతున్న పనులను త్వరిగతిన పూర్తి చేసి పట్టణ వాసులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. స్పీకర్ వెంట నాయకులు కృష్ణారెడ్డి, అంజిరెడ్డి, ఏజాస్, గంగాధర్, మోహన్‌నాయక్, శ్రీనివాస్‌రావు, కర్ణం సాయిరెడ్డి ఉన్నారు.



పనులు పరిశీలిస్తున్న స్పీకర్ పోచారం

రుణాల ద్వారా ఉపాధి పొందాలి

నాగిరెడ్డిపేట: మహిళా సంఘ సభ్యులు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకొని ఉపాధిలో రాణించేందుకు కృషి చేయాలని డీపీఎం కమేష్‌బాబు సూచించారు. నాగిరెడ్డిపేట ఐకేపీ కార్యాలయంలో బుధవారం గ్రామ సంఘాల సహాయకుల (వీవోఏ)తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీఎం మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా జరిపిన ఆర్థిక లావాదేవీల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపర్చి సంఘాలను ‘ఏ’ గ్రేడ్‌లోకి తీసుకురావాలని సూచించారు. బ్యాంకు లింకేజీ డీపీఎం రవీంద్రరావు మాట్లాడుతూ సభ్యులు రుణ వాయిదాలను సకాలంలో చెల్లించాలన్నారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు సుగంధ, ఏపీఎం జగదీశ్, యూనియన్ బ్యాంకు మేనేజర్ కుమారస్వామి, ఫీల్డ్‌ఆఫీసర్ అభిజిత్, డీజీఎం సంగమేశ్వర్, సీసీలు నారాయణ, దత్తు, రమేష్, రషీద్, శ్రీనివాస్‌రెడ్డి, సుజాత, కిషన్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధికారులు

పర్యాటక కేంద్రంగా నాగన్నగారి బావి

లింగంపేట: లింగంపేట మండల కేంద్రం సమీపంలోని జక్సాని నాగన్నగారి బావిని పర్యాటక కేంద్రంగా మార్చేందుకు అవసరమైన నిధులు కేటాయిస్తామని ఎల్లారెడ్డి ఆర్డీవో శ్రీనునాయక్ వెల్లడించారు. బుధవారం ఆయన నాగన్నగారి బావిని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ కలెక్టర్, స్వచ్ఛంద సంస్థల సహకారంతో బావి పునర్నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. కామారెడ్డి, ఎల్లారెడ్డి రోడ్డు నుంచి బావి వద్దకు వెళ్లేందుకు రోడ్డు నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ మారుతి, ఎంపీవో ప్రభాకరచారి, ఆర్ఐ బాలయ్య, కార్యదర్శి రాజేందర్, రవిగౌడ్ తదితరులు ఉన్నారు.



బావిని పరిశీలిస్తున్న ఆర్డీవో శ్రీనునాయక్

నిధులు విడుదల చేయాలి

నస్రుల్లాబాద్: బడ్జెట్‌లో రజకుల కోసం కేటాయించిన నిధులను విడుదల చేయాలని రజక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షుడు జువ్వాడి శ్రీకాంత్ మాట్లాడుతూ రజకుల కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించడం మినహా మంజూరు చేయడం లేదని ఆరోపించారు. ఉచిత విద్యుత్ అంటూనే ఏసీడీ చార్జీల పేరిట రజకులపై భారం వేస్తున్నారన్నారు. సమావేశంలో నాయకులు నాగయ్య, సాయిలు, నెమలి సాయి, లక్ష్మణ్ మహేందర్, రాము తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రజక సంఘం నాయకులు

షాపుల్లో సీసీ కెమెరాలు తప్పనిసరి



లింగంపేట: బ్యాంకులు, గోల్డ్‌షాపుల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు, సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై శంకర్ బుధవారం నోటీసులు జారీ చేశారు. అలారం సిస్టంతో పాటు కిటికీలకు ఇనుప గ్రిల్ ఉండేలా చూడాలని పేర్కొన్నారు. సూచనలు పాటించని వారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ఎల్లారెడ్డి: బ్యాంకులు, గోల్డ్‌లోన్ ఫైనాన్స్ కార్యాలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై గణేష్ సూచించారు. ఇటీవల బ్యాంకుల్లో చోరీలు జరుగుతున్న దృష్ట్యా వాటి నివారణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

మానసిక ప్రశాంతతతోనే శక్తి

నిజామాబాద్‌సిటీ: ప్రతి ఒక్కరూ మానసిక ప్రశాంతత కలిగి ఉంటే శక్తి పొందుతారని బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విద్యాలయం నాందేవ్‌వాడ శాఖ నిర్వాహకురాలు సునీత బహెన్ జీ అన్నారు. బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విద్యాలయం సంస్థ ఫౌండర్ ప్రజాపిత బ్రహ్మ సంపూర్ణతను పొందిన రోజుగా విశ్వశాంతి దినోత్సవాన్ని నిర్వహించారు.

వరిపై ‘మొగి’ దాడి



తాండూర్‌లో వరి పంటను పరిశీలిస్తున్న ఏవో విజయశేఖర్

నాగిరెడ్డిపేట: వరి పంటను ఆశించే మొగి పురుగు నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి విజయశేఖర్ రైతులకు సూచించారు. మండలంలోని తాండూరలో రైతులు సాగు చేసిన వరి పంటను బుధవారం ఆయన పరిశీలించారు. పురుగు నివారణకు నాటిన 15 రోజుల్లోగా ఎకరాకు 10కిలోల కార్బోఫిరాన్ 3జి గుళికలు లేదా 8 కిలోల కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు చల్లాలని సూచించారు. నాట్లు వేసి 15 రోజులు దాటిన తర్వాతైతే ఎకరాకు 4 కిలోల క్లోరంట్ర నిలిప్రోల్ 0.4జి గుళికలు వేయాలన్నారు.
నిజాంసాగర్(జుక్కల్): మండలంలోని కొమలంచలో సాగు చేసిన వరి పంటను క్లస్టర్ ఎఈవో మదుసూధన్ పరిశీలించారు. పంటకు మొగి పురుగుతో పాటు ఉల్లికొడు ప్రభావం అధికంగా ఉందన్నారు.

సంక్షిప్తం

క్రీడా ప్రాంగణం పనుల పరిశీలన
కామారెడ్డి రూరల్: మండలంలోని ఇస్రోజివాడి గ్రామంలో ఏర్పాటు చేస్తున్న క్రీడా ప్రాంగణ స్థలాన్ని బుధవారం ఎంపీవో మలహరి పరిశీలించారు. అనంతరం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఆయన వెంట సర్పంచ్ కొత్త మమతరాజు, గ్రామ కార్యదర్శి కల్పన తదితరులు ఉన్నారు.

కల్లు శాంపిల్ సేకరణ
నాగిరెడ్డిపేట: మండల కేంద్రమైన గోపాల్‌పేట కల్లు దుకాణం నుంచి ఎల్లారెడ్డి ఎక్సైజ్ అధికారులు బుధవారం శాంపిల్‌ను సేకరించారు. రెండు రోజుల కిందట కల్లు సీసాలో కుళ్లిపోయిన ఎలుక కన్పించడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి ఎక్సైజ్ సీఐ షాకీర్ అహ్మద్ తన సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు.

శివాలయంలో మహాయజ్ఞం
కామారెడ్డి రూరల్: కామారెడ్డి పట్టణ పరిధిలోని దేవునిపల్లి శివాలయంలో బుధవారం రుద్రహోమం, మహాయజ్ఞం నిర్వహించారు. శివస్వాములకు మహారాజ పోషకుల ఆధ్వర్యంలో భిక్ష ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో శివభిక్ష కమిటీ అధ్యక్షుడు నిట్టు నారాయణరావు, ప్రతినిధులు లద్దూరి లక్ష్మీపతియాదవ్, చిన్నోళ్ల గోపాల్‌రావు, ఉరుదొండ నరేష్, నీలం సుధాకర్, నీలం వెంకటి, పాత రాజు, తన్నీరు శేఖర్, సాయాగౌడ్ పాల్గొన్నారు.

కాస్మోటిక్ చార్జీలు పెంచాలి
నస్రుల్లాబాద్: కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ఆల్ ఇండియా స్టుడెంట్ బ్లాక్ జిల్లా అధ్యక్షుడు బైరాపూర్ రవీందర్ గౌడ్ కోరారు. ఈ మేరకు బుధవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

ఇంటి పన్నులు వంద శాతం వసూలు చేయాలి
నాగిరెడ్డిపేట: ఇంటి పన్నులు వంద శాతం వసూలు చేయాలని మండల పంచాయితీ అధికారి శ్రీనివాస్ సిబ్బందికి సూచించారు. మండలంలోని మాటూర్ పంచాయితీ కార్యాలయాన్ని బుధవారం ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఆయనవెంట పంచాయితీ కార్యదర్శి రాజు ఉన్నారు.

ఖమ్మం సభకు వెళ్లిన నాయకులు
నాగిరెడ్డిపేట: ఖమ్మంలో బుధవారం నిర్వహించిన బీఆర్ఎస్ సభకు మండలంలోని ఆ పార్టీ నేతలు వాహనాల్లో తరలివెళ్లారు. ఎల్లారెడ్డి ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిద్దయ్య, మాసాన్‌పల్లి, వదల్‌పర్తి గ్రామాల సర్పంచ్‌లు శ్రీనివాస్, ప్రవీణ్, నాయకులు యాదగిరి, బాబు, రవి తదితరులు వెళ్లారు.
తాడ్వాయి: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఖమ్మంలో నిర్వహించిన బహిరంగ సభకు వెళ్లారు. వైస్ ఎంపీపీ నర్సిములు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెల్మ రవిందర్‌రెడ్డి, నాయకులు రమేష్‌రావు, మంగారెడ్డి, నారాయణ, నర్సిములు, గోపాల్‌రావు, రాంరెడ్డి తదితరులు తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.

మాజీ ఎంపీపీ కుటుంబ సభ్యులకు పరామర్శ
మద్నూర్: మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భీమ్‌రావ్ పాటిల్ ఇటీవల మృతి చెందడంతో బుధవారం మాజీ ఎమ్మెల్యే గంగారం డోంగ్లీ మండలం లింబూర్ గ్రామంలో ఉన్న భీమ్‌రావ్ పాటిల్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

నర్సరీని పరిశీలించిన ఎంపీవో
ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని జంగమాయిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని ఎంపీవో ప్రకాష్ బుధవారం పరిశీలించారు. నాటిన విత్తనాలు మొలకెత్తేలా తగిన చర్యలు తీసుకోవాలని నర్సరీ నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట సర్పంచ్ రజిత ఉన్నారు.

వాహనాల తనిఖీ
తాడ్వాయి: మండల కేంద్రంలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి ప్రధాన రహదారిలో బుధవారం పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. లైసెన్స్ లేని, హెల్మెట్ ధరించని వారికి జరిమానా విధించారు.

వాల్మీకి ఆలయ నిర్మాణానికి కృషి
మద్నూర్: వాల్మీకి మహర్షి ఆలయ నిర్మాణం కోసం కృషి చేస్తామని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగమేశ్వర్ పేర్కొన్నారు. హండెకేలూర్‌లో ఆలయ నిర్మాణానికి ఆయన రూ. 11 వేలు అందించారు.

ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం
కామారెడ్డి అర్బన్: మైనారిటీ గురుకుల బాలుర జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎండీ ఇంతియాజ్ అలీ ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలోని ఎంపీసీ, బైపీసీ కోర్సుల్లో 26 సీట్లు ఖాళీ ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. వీటిలో బీసీ కులాలకు చెందిన వారికి 5, ఎస్సీ, ఎస్టీలకు 2, జైనులు, బౌద్ధులకు 2 సీట్లు, ఓసీలకు ఒక ఒక సీటు కేటాయించినట్లు వెల్లడించారు. కామారెడ్డి దేవునిపల్లి వాసవీకాలనీలో ఉన్న కళాశాలలో నేరుగా కానీ లేదా ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాలకు 89788 47884 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

ఎంపీడీవోను కలిసిన కార్యదర్శులు

ఎల్లారెడ్డి: ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన నారాయణను పంచాయతీ కార్యదర్శులు హన్మాండ్లు, హరీష్ తదితరులు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్న పనుల గురించి వివరించారు.



ఎంపీడీవోతో కార్యదర్శులు